# ఆద్యంతాలు

ఎంత దీర్ఘకాలపు ప్రమాదకరమయిన రోగాన్నయినా, మూడు డోసులంటే మూడే డోసులలో అతి సుకారంగా నయం చేస్తాడని డాక్టరు సుధీర్ ఇ. ఎఫ్. జి. హెచ్ (లండన్) గారి కీర్తి వూరంతా వ్యాపించింది.

అటు ఆడవాళ్ళు గాని, ఇటు మగవాళ్ళు గాని, అటు న్యాయవాదుల దగ్గరనుంచీ చదువుకొన్న విద్యావంతులూ ఇటు అక్షరం ముక్క రాని రైతులూ సుధీర్ పేరును రామనామంగా కీర్తిస్తున్నారు. ఇంతకూ సుధీర్ మా వూళ్ళో వైద్యం మొదలు పెట్టి అయిదువారాలయింది. హోమియో వైద్యం. మిత్రుడు దాసు పారిభాషికంలో బల్లిగుడ్ల వైద్యం. అయితే మాత్రమేం!


పెద్ద బజార్లో వ్యాపారం కిటకిటలాడే చోట రెండంతస్థుల మేడను సుధీర్ అప్ప

## వి. యస్. అవధాని

ట్రికే అద్దెకు తీసుకున్నాడు. కింది అంతస్థంతా నర్సింగ్ హోమ్. అందులో రెండు గదులూ ఒక పెద్ద హాలూ. గదులలో ఏమున్నదో గాని హాలులో మాత్రం రెండు పెద్ద పెద్ద అపరేషన్ టేబుల్సూ, ఒక అరడజను కుర్చీలూ ఉన్నవి. గోడలకు సుప్రసిద్ధ హోమియో డాక్టర్ల బొమ్మలున్నవి. ఇక పై అంతస్థులో డాక్టరు సుధీర్ ఇ. ఎఫ్. జి. హెచ్. (లండన్) గారి కాపురం.

పై అంతస్థులో ఒక పెద్ద హాలూ మూడు గదులూ కొంత ఖాళీస్థలమూ ఉన్నవి. ఖాళీస్థలంలో పూలకుండీలున్నవి. హాలులో ఒక డజను కుర్చీలూ రెండు పుస్తకాల బీరువాలూ, రెండు మందుల బీరువాలూ ఉన్నవి. ఒక బీరువాలో సర్జరీ సామాన్లు, స్టవులూ ఉన్నవి. ఒక గోడకు రెండు స్టెతస్కోపులూ ఎప్పుడూ వేలాడుతూ ఉంటవి.

ఇక ఆ యింటి చుట్టూ ఒక చిన్న తోట. తోట అంటే చిన్న చిన్న పూలమొక్కలన్న మాట. సుధీర్ మా వూళ్లో వైద్యం



కలయిక చిహ్నం

—ఫోటో: ఎస్. రామకృష్ణ (నారాయణవనం)

"చల్లని చూపుల ఇలవేల్పులు"
గజపతిరావు (శ్రీకాకుళం)

# ★ ఆద్యంతాలు ★

ప్రారంభించిన ఆరవ వారంలో ప్లీడరు సుబ్బారావుగారికి వైద్యంచేశాడు. సుబ్బారావుగారికి చిన్నతనంనుంచీ కడుపులో నొప్పి. ఆ నొప్పి వచ్చినప్పుడు ఆయనపడే బాధ ఇంతా అంతా కాదు. చాలా భాగ్యవంతుడు కావడంవల్ల సుబ్బారావుగారు చాలా వైద్యాలు చేయించి ఇక నయంకాదన్న నిరాశతో వైద్యంచేయించడం మాని వేశాడు. అటువంటి నొప్పిని సుధీర్ నాలుగు రోజులలో నయం చేయడంతో సుధీర్ గారి పేరు ప్రఖ్యాతులు మా వూరు పొలిమేరలు దాటి చుట్టుప్రక్కల వూళ్లకు కూడా పాకినయి.

ప్లీడరు సుబ్బారావుగారి వ్యాధి నయం కావడంతో ఆయన వైద్యం జిల్లా జడ్జీగారి ఇంటికీ, డిప్యూటీ కలెక్టరుగారింటికీ పాకింది.

సుధీర్ గారు ఇచ్చేది మామూలు డోసులు కాని తీసుకునేది మాత్రం వందరూపాయలు. అట్లా అని ఆయన మనస్సంతా ధనార్జనమీదనే అనుకోకేరు! పేదవాళ్లకు కూడా ఉచితంగా వైద్యం చేస్తాడు. వాళ్ళదగ్గర యేమీ తీసుకోడు.

ఇంతకూ ముప్పయ్యేండ్ల వయస్సువాడైన డాక్టరు సుధీర్ ఇ. ఎఫ్. జి. హెచ్. (లండన్) గారి సంపాదనంతా తినడానికి మాత్రం ఎవరున్నారు కనుక! ఇంట్లో ఎవరున్నదీ సాధారణంగా యెవరికీ తెలిసే అవకాశం లేదు. ముందుకు వెళ్ళేవాళ్ళు చెప్పే మాటలనుబట్టి పిల్లలు మాత్రం లేరు. మేడ మీద ఎవరో ఒక ఇరవైయేండ్ల యువతి ఉన్నదంటారు. బహుశా ఆమె డాక్టరుగారి భార్య అయివుంటుందని లోగుట్టంటారు.

## 2

డాక్టరు సుధీర్ గారు మావూళ్లో ప్రాక్టీస్ పెట్టినతరువాత హోమియో షాపులో పుస్తకాలకు గిరాకీ ఎక్కువయింది. నూటయాభై రూపాయలుపెట్టి కొరుక్కు మెటీరియా మెడికా కొనే నాథుడే వడని కొట్టు యజమాని దిగులుపడుతున్న రోజులలో సుధీర్ గారు అయిదువందల రూపాయల పుస్తకాలు ఇట్టే కొనుక్కుపోయినాడు.

సుధీర్ గారి వైద్యం దినదినాభివృద్ధి చెందుతూండడంచూసి శేషగిరిరావు ఆయన వైద్యంలో వాటా కలిశాడు. శేషగిరిరావంటే మా వూరు షావుకారు కోటయ్యగారి ఏకైక పుత్రుడు. బెనారెస్ మెట్రిక్ మూడేండ్లు తప్పి, సినిమా హాళ్ళల్లోనూ, పార్కులోనూ, కాఫీ హోటల్సులోనూ ఏకచ్ఛత్రాధిపత్యంసాగిస్తున్నాడు. అయితే ఏదైనా వ్యాపారంలో వాటా కుదరవచ్చు కాని వైద్యంలో భాగస్వామి ఏమిటని అడిగితే అసలు విషయం బయటపడ్డది.

శేషగిరిరావు సుధీర్ గారి ప్రాక్టీసుకు రెండువేల రూపాయలు పెట్టుబడి పెట్టాడు.

అందుకుగాను సుధీర్ గారికి వైద్యంలో వచ్చే ప్రతి వంద రూపాయలలోను సగం శేషగిరిరావుకు ముడుతున్నది. రెండు నెలల్లో సుధీర్ గారికి వూళ్ళో పలుకుబడి ఎట్లా ఉన్నా శేషగిరిరావుతో స్నేహం ఎక్కువయింది.

మూడో నెలలో సుధీర్ గారి వైద్యం మంచిదే గాని అందరికీ అందుబాటులో లేదన్న ప్రతీతి బయలుదేరింది. రోజూ కిటకిటలాడుతూవుండే అస్పత్రి నాలుగో నెలలో పల్చబడింది.

అంతటితో సుధీర్ గారు ఆ స్పత్రిని సినిమాహాలు దగ్గరకు మార్చారు. అప్పుడప్పుడు ఆయనవెంట షికారు వెళుతూ కనిపించుతూ వచ్చిన ఆ అమ్మాయి అంతర్ధానముయింది. ఆమెతోపాటు శేషగిరిరావు కూడా కనిపించకుండా పోయినాడు.

అయిదో నెలలో సుధీర్ గారి అస్పత్రికి ఎవరో శీలువేయించారు. ఒక శుభోదయాన ఆ యింటికి సర్కిల్ ఇన్స్పెక్టరూ ముగ్గురు పోలీసులూ దర్యాప్తుకు వెళ్ళగా ఆ యింటి యజమాని సుధీర్ గారు తనకు కనిపించి వారం రోజులయిందన్నాడు. ముందుగానే తనకు రెండు నెలల అద్దె ఇచ్చాడన్నాడు.

నిజంగా డాక్టరు సుధీర్ ఇ.ఎఫ్.జి. హెచ్(లండన్)గారి వైద్యంవల్ల ప్రయోజనం పొందిన వాళ్లందరూ ఇది చూచి చాలా బాధపడ్డారు. ఆయనవంటి యువకుడికి, అంత వివేకశాలి అయిన డాక్టరుకు రాదగ్గ బాధలు కావని వూరు వూరంతా అనుకొన్నా పోలీసు శాఖవారు మాత్రం ఒకనాడు ఆ యింటి తాళాలు బద్దలుకొట్టి సోదా చెయ్యక తప్పలేదు. సోదాచేస్తే ఏం కనిపించింది? ఇంటినిండా కుర్చీలూ, డ్రాయర్లూ, హోమియో పుస్తకాలూ, రెండు ట్రంకుపెట్టెలనిండా గుడ్డలూ. పోలీసువాళ్ళు అవన్నీ స్వాధీనం చేసుకున్నారు.

అంతటితో ఆగిందా? ఆగలేదు. శేషగిరిరావు పేరట పోలీసు వారంటూ పుట్టిందనుకుంటే, కాని, షావుకారు కోటయ్య సామాన్యుడు కాకపోవడంవల్ల దాన్ని మాఫీ చేయించాడు.

ఆతరువాత డాక్టరు సుధీర్ ఇ. ఎఫ్. జి. హెచ్. (లండన్) గారి పేరట కూడా ఒక వారంటూ పుట్టింది. పుడితే యేంలాభం! అసలు మనిషి దొరకండే!!!

---

నిన్నటి క్లాసులో 'విదుర నీతి'లోని పద్యాలకి అర్థాలు చెప్పిన తెలుగు మాష్టారు, ఈవాళ క్లాసుకొచ్చి, ఒక విద్యార్థిని:

"కాపురుషగుణము అంటె ఏమిటి?" అనడిగారు.

"కాపులు చేసేపని, అంటె. వ్యవసాయం" అన్నాడా విద్యార్థి.

"బెంచీ ఎక్కు—నువ్వు రాము—కౌరవనాథా అంటె అర్థమేమిటి ?"

రాము తడుముకోకండా సమాధానం చెప్పేశాడు.

"కౌరవులకు మొగుడు వంటి వాడా"

—ఎస్. ఆర్. నంది. (కరగ్‌పూర్)

---

## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నికొక్కు, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ. వి. సి. వి. &కం. పెని. "ఆయుర్వేదశమాజం" సెరిదేశ- నెల్లూరు జిల్లా.

---

## కుష్ఠు ★ బొల్లి


వగైరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము: సలహాకు జి. ఏ. రెడ్డి & కో. (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం. తూర్పుగోదావరి

3

ఇది జరిగి రెండేండ్లయింది హోమియో స్టోర్సుకేసి వెళ్ళినప్పుడల్లా డాక్టరు సుధీర్ మాట మాకందరికీ గుర్తు వచ్చేది. నిజంగా హోమియో వైద్యానికి దేశంలో గౌరవం లేకపోయినందుకు మేము చాలా బాధపడే వాళ్లం! మెడికల్ స్టోర్సులో కొందరు స్నేహితులం రోజూ కొంచెంసేపు ఇదే విషయం మాట్లాడుకొంటూవుండేవాళ్లం.

ఒకనాడు సుబ్బారావు అన్నాడుకదా "అసలు ఇ.ఎఫ్.జి హెచ్(లండన్) అనే డిగ్రీ ఉన్నదంటావా?"


# ఇంటిలోని ఆహారమే విషముగా మారవచ్చును!



"నా పిల్లల జబ్బుకు నేనే కారణమైయుండ వచ్చునని డాక్టరుగారు అన్నప్పుడు నాకు ఎంతో విచారము గలిగినది.

గడచిన ఆరు నెలలలో నా పిల్లలు రెండు సారులు కడుపు నొప్పితో బాధపడ్డారు. ఇంతేగాకుండ పోయిన నెలలో మా ఆయన జబ్బుతో పడుకున్నారు. ఈ జబ్బులకు కారణమేమిటాయని తెలుసుకొందామని నేను డాక్టరుగారివద్దకు వెళ్లగా ఆయన ఈలా అడిగారు:

'ఏమండి, మీరు వంట విషయములో జాగ్రత్తగా నుంటున్నారా?'

'నేను ఆ విషయములో చాల జాగ్రత్తగా నుంటానండి' అని నే నన్నాను.

'అయితే మీరు వంటకు వాడే క్రొవ్వుపదార్థమును ఏలాగ కొంటారు?' అని ఆయన అడిగారు.

'మూత తీయబడిన డబ్బాలో అమ్మబడు దానిని కొంటానండి' అని అన్నాను నేను.

'మూత తీయబడిన డబ్బాలో అమ్మబడు క్రొవ్వుపదార్థములలో అన్ని విధములైన క్రిములుండవచ్చును. మరియు అవి కల్తీజేయబడుటవలననో, మలినమైన చేతులవలననో, లేక బజారులోని ఈగలవలననో పాడైయుండవచ్చును—బహుశః మీ కుటుంబములో అనారోగ్యమునకు ఇదే కారణమైయుండ వచ్చును' అని ఆయన అన్నారు.

వంట క్రొవ్వుపదార్థమును మూత తీయబడిన డబ్బానుండి కొనుటవలన నేను డబ్బు మిగుల్చుచున్నానని అనుకొనేదాన్ని. అయితే అందువలన ఆరోగ్యము చెడుటను చూచిన తరువాత అటువంటి విధముగా కొనుట లాభకరము గాదని తెలిసింది. అందుచే ఇప్పుడు నేను గాలికూడ చొరవకుండ సీలుచేయబడిన డబ్బాలోనుండు డాల్డా వనస్పతినే కొంటాను. డాల్డా వనస్పతి మా ఆహారమును ఎక్కువ రుచికరముగా నుండేటట్లు చేస్తుందికూడా!"

డాల్డా వనస్పతిని మీరు కొనుచున్నారంటే దాని అర్థమేమిటంటే మీరు క్రొత్తదైనటువంటియు, శుద్ధమైనటువంటియు, అత్యున్నత రకమైనటువంటియునైన శాక క్రొవ్వుపదార్థమును కొనుచున్నారన్నమాట. మీ కుటుంబముయొక్క ఆరోగ్య విషయములో మాత్రము అజాగ్రత్తగా నుండకండి. డాల్డా వనస్పతి యున్నప్పుడు మీకేమి భయము? డాల్డా వనస్పతిలో ఇప్పుడు విటమినులు ఏ, డి కూడ యున్నవి. మరియు అందరు కొనుటకు వీలుగా అది 10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో అమ్మబడుచున్నది.

మీ పిల్లల ఆరోగ్యమును ఏలాగ అభివృద్ధిచేయుట? ఉచిత సలహాకు ఈవేళే క్రింది అడ్రసుకు వ్రాయండి: ది డాల్డా అడ్వైసరీ సర్వీస్ పోస్టు బాక్సు నంబరు 353. బొంబాయి 1




చెట్టుతోనున్న డబ్బాకై చూడండి

మీ ఆరోగ్యమునకై
## డాల్డా వనస్పతితో వండండి

వంటకు దివ్యమైనది—ఖర్చు తక్కువ

HVM. 212-X52 TL

# ★ ఆద్యంతాలు ★

నాకు నిజంగా వళ్లు మండిపోయింది. ఆ డిగ్రీ లేకపోవడమేమిటి? హోమియో వైద్యమంటే నమ్మకంలేక దాన్ని ఎగతాళిచేద్దామనే సుబ్బారావు ఇలా అన్నాడనుకొని

"మనకు తెలియనంత మాత్రాన డిగ్రీలు లేకుండా పోతయ్యా"

"అవున్రా. ఒప్పుకుంటాను. ఉన్నవనుకో. ఇ. ఎఫ్. జి. హెచ్. అంటే యేమిటో చెప్పు" అన్నాడు రాఘవరావు.

అదేమిటో నాకూ తెలియదు మరి!! హెచ్. డి. అనే డిగ్రీ విన్నాను. ఎమ్. హెచ్. డి లాంటి మరికొన్ని డిగ్రీలు విన్నాను. కాని, ఇ. ఎఫ్. జి హెచ్. (లండన్) అనే డిగ్రీ గురించి ఎక్కడా వినలేదు. కనుక నేను చెప్పిన సూత్రాన్ని నాకే అన్వయంగా చేసుకుని.

"అదే మనకు తెలియక పోయినంత మాత్రాన ఆ డిగ్రీ లేనే లేదనడం బాగుంటుందా" అన్నాను. అందరూ నవ్వారు. నాకు చాలా కోపంవచ్చింది. బాధకలిగింది. నేను స్వయంగా చూస్తున్నాను. హోమియో వైద్యులలో ఎంతో మంది గొప్పవాళ్ళున్నారు. వాళ్ళను ఆదరించే వాళ్ళేరీ? ఏదో పని ఉన్నదని చెప్పి సినిమాహాలు కేసి నడక సాగించాను.

ఈ రెండేండ్లలో సుధీర్ గురించి వూళ్లో అనేక పుకార్లు బయలుదేరినవి ఏనోటితో అంత గొప్పవైద్యుడు లేడని ఒకప్పుడు పొగిడారో ఆ నోటితోనే వూళ్ళో వాళ్ళందరూ ఈనాడు ఆ డాక్టరును దుయ్యబడుతున్నారు. వట్టి మోసగాడంటున్నారు. ఇంతకూ అతను చేసిన మోసమేమిటో నాకు అర్థంకాలేదు. ఇదేవింగా ఆలోచిస్తూ సినిమాహాలు దాటిపోయాను. దాదాపు పొలాలలో నడుస్తున్నాను. అంతలో వెనకనుంచి ఎవరో పిలుస్తున్నట్లు వినిపించి వెనక్కు తిరిగిచూచాను. ప్రొద్దుకుంకి చాలా సేపయింది. కొంచెం చీకటిగా ఉన్నది. నన్నుకాదేమో ననుకుని మళ్ళీ నడకసాగించాను.

మళ్ళీ పిలుపు వినిపించింది. మళ్ళీ వెనక్కు తిరిగి చూశాను.

ఎవరో ఆడమనిషి, దగ్గరికి వస్తున్నది.

"మిమ్మల్నే... కొంచెం సేపు ఇటు వస్తారూ" అన్నది.

నన్ను ఈ పొలాల్లో ఇంత చీకట్లో పిలిచే ఆడవాళ్ళు కాని, పిలవవలసిన అవసరమున్న ఆడవాళ్లుగాని లేరు.

అయినా ఎందుకోనని అక్కడే నుంచున్నాను.

ఆ మనిషి దగ్గరకు వచ్చింది. ఎక్కడా చూచిన గుర్తు లేదు.

"ఇక్కడ కాదు. నావెంట రండి. మీతో కొంచెం మాట్లాడాలి" అన్నది. రోడ్డున ఇంకా యెవరో వస్తున్నారు. పోతున్నారు. ఏమయినా అక్కడనుంచుని మాట్లాడడం మంచిది కాదని ఆమెవెంట వెళ్ళడానికే నిశ్చయించుకుని నడిచాను.

సినిమా లైట్ల వెలుగులో ఆమెను పరకాయించి చూచాను. తెల్లటి చీర కట్టుకొన్నది. అంత అందంగలది కాదు. అందవిహీనురాలూ కాదు.

ఊళ్ళో ఈ మనిషివెంట నడుస్తుంటే స్నేహితులలో ఎవరన్నా చూచి ఏమనుకుంటారో ఖర్మ అనుకొంటూండగానే సినిమాహాలు ప్రక్కసందులోకి ఆమె నడక ప్రారంభించింది. సందు మొదట్లోనే ఒక గుడిసెదగ్గర ఆగి "ఫరవాలేదు. లోపలికి రండి" అన్నది.

అక్కడి వేమీ మంచి కొంపలు కావుగనుక నే రోడ్డుమీద నిలబడడంకూడా అం. మంచిది కాదు. నెమ్మదిగా ఆమెవెంట ఆగుడిసెలోకి వెళ్లాను. అందులో చెప్పుకో దగ్గ సామానేమీ లేదు. ఆమె ఒక బుడ్డి వెలిగించి గోనెపట్టా ఒకటి దులిపి వేసి "కూచోండి" అన్నది.

తప్పేదేమిటని కూచున్నాను.

ఆమెకూడా కొంచెం దూరంగా కూచుని మీరునన్ను ఎరగరు. కాని, మిమ్మల్ని నేను ఎరుగుదును. మీరు హైస్కూలులో పని చేస్తున్నారు కదూ?? ఆనాడు వార్షికోత్సవానికి సుధీర్ గారితో నేనుకూడా వచ్చానండి."

"అట్లాగా. సుధీర్ గారిప్పుడు ఎక్కడ ఉంటున్నారు" అన్నాను కొంచెం తెప్పరిల్లి.

"సుధీర్ ఏమయినాడో నాకు తెలియదు. ఉత్త దగాకోరు. లుచ్ఛా" అన్నది ఆమె.

"ఏం. ఏంచేశాడూ" అన్నాను. "ఇంకా ఏం చెయ్యాలి! ఈ వూళ్ళోలాగానే వైజాగ్‌లో కూడా ప్రాక్టీసు పెట్టాడు. మా నాన్నతో స్నేహంచేసి నన్ను వలలో వేసుకున్నాడు. సుమారు పదివేల రూపాయల నగలతో ఆయనతో ఈ వూరు లేచి వచ్చాను. నా దగ్గర నగలన్నీ అయిపోయాయి. అందుకని నన్ను ఆ శేషగిరి రావుకి అంటగట్టాడు. ఆ తరువాత ఆ శేషగిరిరావు నన్ను బొంబాయి తీసుకువెళ్ళి మోజుతీరిన తరువాత చెప్పాపెట్టకుండా ఇక్కడికి లేచివచ్చాడు."

"ఇంతకూ మీరు చెప్పేదేమిటి? నన్నెందుకి పిలిచారూ? మీరు చెప్పిందంతా నిజమే నన్న నమ్మకమేమిటి?" అన్నాను.

"నమ్మకం కావాలా... ఇవిగో ఈ ఫొటోలు చూడండి. ఈ వూళ్ళో మేము ఉండగా తీయించుకున్నవి. ఇవి నేనూ శేషగిరీ తీయించుకున్నవి." అన్నది.

ఆ బుడ్డి దీపందగ్గర ఆ ఫొటోలు ఏమిటో ఎట్లా తెలుస్తుందీ? అని అనుమానిస్తుండగా ఆమె ఇట్లా అన్నది

"మీరు నా కొక్క సహాయం చేసి పెట్టాలి"

"నాకేమీ చేతకాదు."

"అవును. చేతకాదు. ప్రయత్నించి చూడండి. శేషగిరిరావు వూళ్ళోకి వస్తే ఈ ఫొటో అతనికి చూపించండి."

"చూపించితే యేమిటి లాభం?"

"నన్ను ఇంత అన్యాయం చేసినవాణ్ణి రోడ్డుమీదకు ఈడ్చి..."

"మీ ఆలోచన ఏడ్చినట్లుంది. ఇంతవరకు జరిగింది చాలదా?" అన్నాను.

"చాలదు. నేను ఇంకా పాడయిపోయేదేమున్నదీ? తల్లిదండ్రులకు దూరమయినాను. మానం అమ్ముకొని బ్రతకవలసిన దుర్దశ పట్టింది. ఇదంతా నాఖర్మం. సరే మీరు వెళ్ళండి. నా తంటాలు నేను పడతాను. కాని, శేషగిరిని మాత్రం వదలను."

"శేషగిరి నీకు చేసిన అపకారం గొప్పదా? సుధీర్ కంటే ఎక్కువ అన్యాయం చేశాడా" అన్నాను.

"అసలు వాడు దొరకడు. ఇప్పటికి ఎంతమంది ఆడవాళ్లనో ఈవిధంగా వాడు పాడు చేశాడు. వాడి సంగతి పోలీసువాళ్లు చూస్తారు. సరే ఇక మీరు వెళ్లండి. నేనే శేషగిరి ఆరా తీసి పగ తీర్చుకుంటాను. ఇంతసేపు మిమ్మల్ని అవస్థ పెట్టినందుకు క్షమించండి" అన్నది.

గుడిసెనుంచి బయటపడి రోడ్డున పడ్డాను. ఇదంతా నిజమా??...... ★


## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం నన్ను మెడికల్ హాల్, మలక పేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్షిణ)